# 42

# మూడు ప్రశ్నలకు ఒకే జవాబు

## (8:31-37)

రోమా పత్రికలో మిక్కిలి శబ్ద చాతుర్యముగల లేఖన భాగాల్లో ఒక దానియొద్దకు మనం వచ్చి చేరుకున్నాం. అనేకులు దీన్ని గ్రంథంయొక్క ఔన్నత్యంగా భావిస్తారు: రోమా 8:31–37. John R. W. Stott "క్రొత్త నిబంధనలో మరెక్కడ సమానము కాని మహనీయమైన ఎత్తులకు అపొస్తులుడు ఎగయుచున్నాడు" అని ఈ లేఖన భాగమును గూర్చి అన్నాడు.[1] Douglas J. Moo రోమా 8 చివరి భాగాన్ని, "తన ప్రజలకు దేవుడు చేయబూనిన నిత్యత్వపు ఆధీనముయొక్క దేదీప్యమానమైన ఉత్సవమైయుంది" అని అన్నాడు.[2]

క్షమించబడిన వారికొరకు దేవుని జాగ్రత్తకు సంబంధించి మూడు నిశ్చయితలు అధ్యాయం 8 ముగింపు వచనాల్లో మనకు ఉన్నాయి (28 వచనం): దేవుడు తన పిల్లల పక్షంగా పని చేస్తున్నాడు, ఆయన సమస్తము మేలు కలుగుటకు సమకూర్చి జరిగిస్తున్నాడు, తన్ను ప్రేమించువారికొరకు ఆయన యిలా చేస్తున్నారు. తరువాత, దేవుడు తన సంకల్పాన్ని కొనసాగించడంలో తప్పిపోని మూడు తీర్మానాలు మనకున్నాయి (29, 30 వచనాలు): గతంలో, దేవుడు ముందుగా ఎరిగి, ముందుగా నిర్ణయించాడు; వర్తమానకాలంలో, ఆయన పిలిచి నీతిమంతులుగా తీర్చుతున్నాడు; భవిష్యత్తులో, ఆయన వారిని మహిమపరచుతాడు, చివరిగా, మన పాఠంయొక్క మూలవాక్యంలో, తన ప్రజలపట్ల దేవునికున్న కనికరమునకు సంబంధించి మరువరాని మూడు ప్రశ్నలున్నాయి: "దేవుడు మన పక్షముననుండగా మనకు విరోధి ఎవడు?" (31బి వచనం); "దేవునిచేత ఏర్పరచబడినవారిమీద నేరము మోపువాడెవడు?" (33బి వచనం); "క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపువాడెవడు?" (35ఎ వచనం). రోమా 8:31–37లో యింకా యితర ప్రశ్నలు కన్పిస్తాయి, కాని తక్కినవి కూడ యిప్పుడు పేర్కొన్న ఆ మూడింటికి సంబంధం కలిగియున్నవే.

"మూడు ప్రశ్నలకు ఒకే జవాబు" అని నేను ఈ పాఠాన్ని పిలుస్తున్నాను. ఆ "ఒక్క జవాబు" ఏమి? మన మూల వాక్యాన్ని చదువుతుండగా మనకు అది సూచింపబడుతుంది.

### "మనకు విరోధి ఎవడు?" (8:31, 32)

"ఇట్లుండగా ఏమందుము?" అంటూ మన మూల వాక్యం ఆరంభమౌతుంది (31ఎ వచనం). అంటే, "మనం చర్చించుతున్నదానికి సంబంధించి ఏమి చెప్పుతాము?"[3] వెనువెంట సందర్భంలో, ఆత్మ మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు

(26, 27 వచనాలు). తన్ను ప్రేమించినవారి కొరకు మేలుకలుగుటకే దేవుడు సమస్తాన్ని సమకూర్చి జరిగిస్తున్నాడు (28 వచనం), మరియు దేవుడు తన నిత్య ఏర్పాట్లను ఉద్దేశాలను జరిగించుతునే ఉన్నాడు (29, 30 వచనాలు). "దీనినంతటిని మనస్సులో ఉంచుకొని, ఇట్లుండగా ఏమందుము?" (NEB). ఏ తీర్మానానికి (లేక తీర్మానాలకు) మనం వచ్చి చేరుకోవాలి?

రోమా పత్రికలో తాను తరుచుగా వాడుతున్న పంథాతో పౌలు బదులిచ్చాడు: గుప్తమైయున్న జవాబులతో ప్రశ్నలను వేస్తు ఉంటాడు. వీటిని "అలంకారిక ప్రశ్నలని" అంటారు. నోటినుండి జవాబు రాబట్టడానికి పౌలు ప్రశ్న అడగడు, తన పాఠకులను విషయంలో దించి వారు ఆలోచించేలాగున సత్యాలను చెప్పుతాడు.

**మన పక్షమున ఉన్నదెవరు?**

తన ఆరంభ ప్రశ్నకు మరొక ప్రశ్నతో పౌలు జవాబిచ్చాడు, ఆ మూడింటిలో మొదటి దాన్ని నేను చూపదలచుకున్నాను: "దేవుడు మనపక్షముననుండగా[4] మనకు విరోధియెవడు?" (31బి వచనం). "మనకు విరోధి ఎవడు?" – అనే చివరి భాగం మాత్రమే ఉన్నట్టయితే మనం అనేక జవాబులు యిచ్చియుండేవారమే. తనకు "విరోధముగా" ఉన్న అనేకులను, అందులో అవిశ్వాసులైన కుటుంబ సభ్యులు, అసూయ పడుతున్న యూదులు, అన్యులుగా ఉండి కలతలు కలిగించేవారు, దయలేని రోమా నాయకులు, సాతాను వగైరాలను పౌలు పేర్కొనేవాడే. యేసుకొరకు జీవించడంలోని నీ ప్రయాసలను వ్యతిరేకించేవారిని నీవు పేర్కొనియుండవచ్చు.

ఏదియెలాగున్నా, ప్రశ్నతో మొదటి భాగం చేర్చబడినప్పుడు, అడిగే తీరు మారిపోయింది: "దేవుడు మనపక్షముననుండగా మనకు విరోధియెవడు?" ఈ ప్రతిపాదనలో, ఆంగ్లంలోవలె "if" అనే మాట లేదు. "దేవుడు పక్షముననుండగా" అనడంలో "since" అనే ఉంది: ... "For us" అని ఆంగ్లంలో ఉంది గాని McCord అన్నట్టు "మన పక్షమున ఉండగా" అనే తెలుగులో ఉంది. దేవుడు మనపక్షమున నుండగా, విజయవంతంగా మనలను ఎవడు వ్యతిరేకించగలడు? దేవుడు మన పక్షమున నుండగా, ఎవడు మనకు వ్యతిరేకముగానుండి జీవించగలడు? గుప్తమైన జవాబు "ఎవడే లేడు!" "యెహోవా నా పక్షమునన్నాడు నేను భయపడను నరులు నాకేమి చేయగలరు?" అని కీర్తన రచయిత అన్నాడు (118:6). తక్కిన రెండు కీలకమైన ప్రశ్నలయొద్దకు వచ్చినప్పుడు, "ఎవడే లేడు" అనేదే జవాబు అని గుర్తుంచుకో!

**దేవుడు చేసింది ఏమి?**

కేవలం దేవుడు "మన పక్షంగా" ఉన్నాడని మాత్రమే పౌలు చెప్పలేదు; ఇది నిజమనడానికి అతడు రుజువు కూడ యిచ్చాడు. దేవుని ఈ వర్ణనతో వచనం 32 ఆరంభించబడుతుంది: "తన సొంతకుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరికొరకు[5] ఆయనను అప్పగించినవాడు" (32ఎ వచనం). "Spare" అని తర్జుమా చేయబడిన గ్రీకు మాట (*pheidomai*) సెప్టూజంట్‌లో వాడబడింది.[6] దేవుడు

ఆజ్ఞాపించినప్పుడు మన పితరుడైన అబ్రాహాము తన కుమారుని బలి యిచ్చుటకు తన యిష్టాన్ని కనుపరచాడు: "... నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వెనుతీయలేదు [*pheidomai*] గనుక నీవు దేవునికి భయపడువాడవని యిందువలన నాకు కనబడుచున్న దనెను" (ఆదికాండము 22:12). అబ్రాహాము ఏది చేయడానికి యిష్టపడ్డాడో, దేవుడు దానిని నిజంగా చేశాడు. దేవుడు తన సొంత కుమారుని[7] అనుగ్రహించుటకు వెనుకతీయక.

అయితే, చంపడానికి "ఆయనను అప్పగించినవాడు." దేవుడు అలా ఎందుకు చేశాడు? ఆయన "మన అందరి కొరకు" చేశాడు! Octavius Winslow యిలా రాశాడు, "చనిపోవునట్లు యేసును అప్పగించినది ఎవరు? డబ్బు కొరకు యూదా కాదు, భయమును బట్టి పిలాతు కాదు; అసూయను బట్టి యూదులు కాదు – కాని ప్రేమను బట్టి తండ్రియే!"[8] "దేవుడు [మనలను] లోకమును ఎంతో ప్రేమించెను, ఆయన తన అద్వితీయ కుమారుని అనుగ్రహించెను" (యోహాను 3:16ఎ).

గెత్సేమనే తోటలో, దేవునికి విన్నవించుకొంటున్న యేసును ఒకప్పుడు G. C. Brewer యిలా చిత్రించాడు: "నా తండ్రీ, సాధ్యమైతే ఈ గిన్నె నాయొద్దనుండి తొలగిపోనిమ్ము" (మత్తయి 26:39). అయితే (మానవ పోలికను ఉపయోగించినందుకు[9] మన్నింపు కోరుతూ) సహోదరుడు Brewer యిలా ఊహించాడు:

> గెత్సేమనేనుండి ఏడ్పు కేక పరలోకానికి వెళ్లింది దేవదూతలు పాడుట మాని శ్రద్ధలోనికి వచ్చారు. వారు తండ్రివైపు చూస్తూ ఆయన ఆజ్ఞకొరకు కనిపెట్టుతున్నట్టు వారిని చూచాను. విశ్వం యొక్క సింహాసనం మీద ఆసీనుడై తన దూతలు ప్రధాన దూతలచే చుట్టబడియున్నట్టు నేను చూచాను. ఆయన ఆ విలాపం విన్నాడు, తన పాద పీఠం యొక్క ధూళిలో పరిశుద్ధుడైన తన కుమారుడు సాగిలపడిన రూపాన్ని ఆయన వీక్షించాడు. ఉద్వేగంతో తండ్రి రొమ్ము లేస్తూ పడుతూ ఉండడం చూచాను. ఆయన గొప్ప గడ్డం వణకుతూ కన్నీళ్లు చెక్కిళ్లు మీదుగా రాలడం చూచాను. తప్పకుండా తండ్రి ఆ గిన్నెను తొలిగించుతాడు! కోపోద్రేకులైన బుద్ధిలేని మూక ఆకలిగొన్న మృగం తన ఆహారం కొరకు వేటాడుతు తెలియకుండ కొండమీదికి ఎక్కిపోతున్నట్టు ఆయన మరల క్రిందికి వంగి చూచాడు. ఆ విలాపపు కేక మరోసారి మరోసారి పరలోకానికి దూసుకొంటూ వచ్చింది మరియు దూతలు ఏడ్చారు. తండ్రి యిప్పుడైనా తన కుమారుని రక్షిస్తాడా?
>
> తండ్రి మరోసారి చూచాడు మరొక దృశ్యం ఆయన ముందుకు వచ్చింది. ఆయన యుగాలలో గుండా చూచాడు. పాప భారం క్రింద మగ్గిపోతూ లైన్లో నిలబడి ప్రయాసపడుతున్న కోట్లకొలది మందిని ఆయన క్రిందికి పార జూచాడు. వారు కనికరం కొరకు విలపిస్తున్నారు. విరిగిన, రక్తాలు కారుతున్న హృదయాలతో వెలుగుకొరకు ఆశతో తేరి చూస్తూ తెరువబడిన సమాధి యొద్ద నిలువబడియుండినట్టు ఆయన వారిని చూచాడు. ఏడ్పుతో ఉబ్బిపోయిన కండ్లతోను, పాపంతో మరకబడిన ఆత్మలతోను ఉన్నట్టు ఆయన నన్ను, నిన్ను చూచాడు. నిత్య శ్రమ యొక్క అంచు దిశగా పయనిస్తున్న మనలను చూచి, ఆయన మనలను ప్రేమించాడు; ఆయన నామము స్తుతించబడును గాక, ఆయన మనలను విమోచించునంతగా ప్రేమించాడు. ఈ సందేశంతో భూమిమీదికి ఆయన ఒక దూతను పంపినట్టు చూచాను:

> "నా కుమారుడా, అది సాధ్యం కాదు. నీవు ఈ పాత్రను త్రాగకున్నట్టయితే అప్పుడు భూమిమీదనున్న నా పేద పిల్లలు శాశ్వతంగా నాశనమౌతారు." అప్పుడు దేవదూత ఆయనకు పరిచర్య చేసి, ఆయనకు బలమిచ్చి, ఆయన భయాన్ని తొలిగించాడు. "భయభక్తులు గలవాడైనందున ఆయన అంగీకరింపబడెను" ([హెబ్రీయులకు] 5:7-9).[10]

భూ సంబంధమైన సమస్యలు నిన్ను క్రుంగదీసినప్పుడు, దేవుడు నిన్ను ప్రేమిస్తున్నట్టు నీవు ఎన్నడైనా సందేహించావా? నీ బాధల్లోనుండి నీ కండ్లను తొలిగించి, వాటిని సిలువ మీద కేంద్రీకరించు. కల్వరి మీద వేదన అనుభవించిన క్రీస్తును చిత్రించుకో. అప్పుడు ఈ సత్యాన్ని ధ్యానించు: నీకు అవును అని చెప్పడానికి తన కుమారునికి కాదు అన్నంతగా దేవుడు నిన్ను ప్రేమించాడు. సిలువ సందేహించడానికి తావియ్యదు: దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడు!

**దేవుడు ఏమి చేస్తాడు?**

ఇప్పుడు మొత్తంగా రోమా 8:32ను చూడు: "తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతోపాటు[11] సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?" సూత్రం బహు సాధారణమైనది: గొప్పదానినే యిచ్చినవాడు తక్కువదానిని యివ్వడానికి వెనుకాడడు. ఒకడు నీకు 100 రూపాయలు యిచ్చినప్పుడు, 25 పైసలు నీకు అవసరమైనప్పుడు యివ్వడానికి వెనుకాడడు. తన కుమారుడు అనే మహా గొప్ప ఈవిని దేవుడు యింతకు ముందే యిచ్చాడు – తక్కువ ఈవులను అనుగ్రహించడానికి ఆయన వెనుకాడడు.

"సమస్తమును" అని ఈ వచనంలో ఉన్నది మనం కోరుకున్న ప్రతి దానిని సూచించదు. (తరచుగా, మనకు కావాలనుకునేవి మనకు మంచివి కావు.) అయితే, యథార్థమైన [కోర్కెలను] అవసరతలను అది సూచిస్తుంది. "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును" అని పౌలు ఫిలిప్పీయులకు తెలిపాడు (ఫిలిప్పీయులకు 4:19). భౌతికమైన అవసరతలు కూడ అందులో చేర్చబడ్డాయి. "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు [జీవితపు అవసరతలు] మీకనుగ్రహింపబడును" అని యేసు చెప్పారు (మత్తయి 6:33). అన్నిటికి పైగా, అది ఆత్మ సంబంధమైన అవసరతలను ఆవరించి ఉంది: మనమేమైయుండాలో అలా ఉండడానికిని, మనం చేయవలసిన దానిని చేయడానికిని – మన జీవితాల్లో దేవుని ఉద్దేశాలను నెరవేర్చడానికి అవసరమైనవాటిని.

## "మనమీద నేరము మోపువాడెవడు?" (8:33, 34)

ఇది మనలను రెండవ ప్రశ్న యొద్దకు తోడుకొని వస్తుంది, దాన్ని నేను ప్రత్యేకంగా చూపగోరతాను: "దేవునిచేత ఏర్పరచబడిన వారిమీద నేరము మోపువాడెవడు?" (33ఎ వచనం). "ఏర్పరచబడిన" అనేది *eklektos* (*ek* ["వెలుపలికి"] మరియు *lego* ["చెప్పు"]), "ఏరి తీసికొనబడినవారు" లేక "ఎన్నిక చేసికొన్నవారు."[12] "ఏర్పరచబడినవారినే"

దేవుడు ముందుగా ఎరిగింది, ముందుగా నిర్ణయించింది, పిలిచింది, నీతిమంతులుగా తీ ర్చింది (29, 30 వచనాలు). "ఏర్పరచబడిన దేవుని ప్రజలు" అని SEB అంది.

"నేరము మోపు" అనేది *enklema* నుండి వచ్చింది (*en* ["లో"] మరియు *kaleo* ["పిలుచు"]). నిందవేయు లేక ఒకనికి వ్యతిరేకముగా నేరము మోపుటను అది సూచిస్తుంది.[13] ఈ పత్రికలో తరచుగా ఉపయోగించిన న్యాయ స్థానము యొక్క దృశ్యానికి పౌలు యిక్కడ మళ్లాడు. వచనం 34 ఆరంభంలోని ప్రశ్నవలన దీన్ని ప్రదర్శించాడు: "శిక్షవిధించువాడెవడు?" "శిక్ష విధించు" (*katakrino)* నుండి *krino* ("తీర్పు తీర్చు") *kata* చేత బలపరచబడింది.

వచనం 33 ఆరంభంలోనే ప్రశ్నను ఒంటరిదానిగా చేసియుండినట్టయితే, మనమీద నేరం మోపే అనేకులను పేర్కొని ఉండేవారమే మనలను ఎరిగిన అనేకులకు మనం పరిపూర్ణులం కామని తెలుసు. అందులో మనమంటే యిష్టం లేనివారు మన దోషాలను సూచించడానికి వేగిరపడతారు. మన జాబితాలో మన సొంత హృదయం కూడ చేర్చబడవచ్చు (1 యోహాను 3:20, 21 చూడు). మన సొంత మనస్సాక్షి కూడ (రోమా 2:15). అపవాదిని చేర్చకుండా మన జాబితా అసంపూర్ణమౌతుంది. "రాత్రింబగళ్లు మన సహోదరుల మీద నేరము మోపువాడైన అపవాదియని" సాతాను పిలువబడ్డాడు (ప్రకటన 12:10; జెకర్యా 3:1 చూడు).

## దేవుని గూర్చి ఏమి?

ఏదియెలాగున్నా, పౌలు ఆ ప్రశ్నతో ఆగలేదు. "దేవునిచేత ఏర్పరచబడినవారిమీద నేరము మోపువాడెవడు?" దీన్ని అతడు మరొక ప్రశ్నచేత వెంబడించాడు: "నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే; శిక్ష విధించువాడెవడు?" (రోమా 8:33, 34ఎ). దేవుడు మనలను నీతిమంతులుగా తీ ర్చింది, మన పాపములను క్షమించి, మనము ఎన్నడూ పాపం చేయనివారమైనట్టు మనలను ఆదరిస్తుంటే, అప్పుడు గత పాపములన్నిటిని తిరిగి తెచ్చి మనలను దోషులుగా ఎంచేదెవడు? "ఒకే జవాబును" నీవు గుర్తుంచుకున్నావా? మరల, గుప్తమైయున్న జవాబు "ఎవడును లేడు!"

## యేసును గూర్చి ఏమి?

"శిక్ష విధించువాడెవడు?" అని అడిగిన తరువాత, పౌలు యిలా అన్నాడు, "చనిపోయిన క్రీస్తుయేసే; అంతేకాదు, మృతులలోనుండి లేచినవాడును దేవుని కుడి పార్శ్వమున ఉన్నవాడును మనకొరకు విజ్ఞాపనము కూడ చేయువాడును ఆయనే" (34 వచనం). 33, 34 వచనాలకు మాత్రము విరామ స్థానాలను గుర్తుపెట్టడానికి పండితులు తంటాలుపడ్డారు ఎందుకంటె "క్రొత్త నిబంధన యొక్క ప్రాచీన వ్రాత ప్రతులలో వ్రాతలోని విరామ స్థానాలు లేవు."[14] ఆయా తర్జుమాలను చూడు, రకరకాలుగా తర్జుమాలు కన్పిస్తాయి. వచనాలు 33, 34లోని ఆయా భాగాలు ప్రశ్నలు, ప్రతిపాదనలు, కాదనడాలు కూడ కన్పిస్తాయి.

వచనం 34ను ఎలాటి విరామ స్థానాలతో గుర్తించినా, పాయింటు మాత్రం

ప్రాథమికంగా అదే. ఒకనాడు మానవ జాతి యావత్తుకు తీర్పు తీర్చే (అపొస్తలుల కార్యములు 17:31 చూడు) యేసుక్రీస్తు ఒక్కరికి మాత్రమే శిక్ష విధించే హక్కు ఉంటుంది. Jim McGuiggan యిలా రాశాడు, "తీర్పు అంతటికి సర్వాధికారియైన ప్రభువుగా దూరంనుండి అడుగులు వేసికొంటూ నీ దృష్టి గోచరమైనప్పుడు, అతని చేతులు, కాళ్లు, ప్రక్కను జాగ్రత్తగా పరీక్షించు. అతడు గాయపరచబడనివాడైతే, అతని అలక్ష్యం చేయి!"[15] తన్ను నిరాకరించినవారికి ఒక రోజు యేసు శిక్ష విధించబోతారు (మత్తయి 7:21-23; 25:31, 32, 41, 46; 2 కొరింథీయులకు 5:10 చూడు) – అయితే నమ్మకమైనవారికి ఆయన శిక్ష విధించడనే రుజువును అత్యధికంగా ఆయన ప్రసాదించాడు. రోమా 8:34 ప్రకారం, యేసు ఏమి చేశారు, ఏమి చేస్తున్నారో గమనించు:

- మన పాప దోషాన్ని ఆయన తనమీద వేసికొని, మన కొరకు ఆయన "మరణించారు" (1 కొరింథీయులకు 15:3 చూడు).
- దేవుడు ఆయనను ఆయన బలిని అంగీకరించిన దానికి రుజువుగా ఆయన మృతులలోనుండి "లేపబడ్డాడు" (రోమా 1:4 చూడు) మరియు మన పునరుత్థానానికి హామీగా ఉన్నారు (1 కొరింథీయులకు 15:20 చూడు).
- ఆయన ఆరోహణుడై నేడు "దేవుని కుడి పార్శ్వమున" ఆసీనులైయున్నారు (కీర్తన 110:1; అపొస్తలుల కార్యములు 2:33, 34లను చూడు). ఆయన అధికారపు స్థానంలో ఉన్నారు (మత్తయి 28:18 చూడు).
- ఇప్పుడు మన చర్చలోని కీలకమైన పాయింటు వస్తుంది: ఆయన "మనకొరకు విజ్ఞాపనము చేయువాడు" (హెబ్రీయులకు 4:14-16; 7:25 చూడు). 8:26లో "విజ్ఞాపనము చేయు" అనే పదాన్ని గూర్చి మనం మాట్లాడుకున్నాం; మరొకని పక్షంగా బతిమాలడం అని మనం గుర్తించాం. "క్రీస్తు ... దేవుని కుడి పార్శ్వమున ఉండి, మన పక్షమున ఉత్తరవాదత్వం చేస్తున్నట్టు" రోమా 8:34 NEB అంది.

పౌలు యొక్క కోర్టురూమ్ పోలికను మనస్సులో ఉంచుకో. దేవుని సింహాసనము ఎదుట అపవాది నిలిచి, డేవిడ్ రోపర్ యొక్క పాపాలను, లోపాలను జాబితాగా యిస్తున్నట్టు నా ఊహలో నేను చూస్తున్నాను. అప్పుడు నేను యేసును చూచాను. ఆయన నా వైపుకు వచ్చి తన చేతిని నా భూజంమీద వేశారు. "ఇతడు నా సహోదరుడు, ఇతని కొరకు నేను చనిపోయాను. ఇతని పాపముల వెలను నేను చెల్లించాను. అవి నా రక్తంలో కడిగివేయబడ్డాయి. ఇతడు నీతిమంతుడుగా తీర్చబడ్డాడు. 'దోషి కాదు!' " అని ఆయన తండ్రితో చెప్పారు. దానితో అపవాది మారుమాట లేనివాడై, తలదించుకొని వెళ్లిపోయినట్టు నేను చిత్రించాను – ఎందుకంటే యేసు నా కొరకు విజ్ఞాపనము చేయనిష్టపడ్డారు.

మనం దోషులముగా నేరం మోపబడి కోర్టుకు వెళ్లవలసినట్టయితే, మన పక్షంగా వాదించడానికి బహు చాతుర్యంగల న్యాయవాదిని తోడుకొనిపోతాం – అయితే ఆలాటి న్యాయవాదిని వాడుకోవాలనుకుంటే మనలో ఎక్కువమందికి చాలినంత డబ్బు ఉండదు. మన నిర్దోషత్వాన్ని నిరూపించడానికి మన స్తోమతలో న్యాయవాదిని ఏర్పాటు చేసికొని కోర్టులోనికి వెళ్లితే, రాబోయే ఫలితానికి ఏ గ్యారంటీ ఉండదు. (నీవు దీనిగుండా వెళ్లవలసియుంటే, అది ఎంత భయానకంగా ఉంటుందో నీకు తెలుసు.) ఆత్మ సంబంధమైన స్థాయిలో, ఈ మహా విశ్వంలోనే అతి శ్రేష్ఠుడైన డిఫెన్స్ లాయర్ మనకున్నాడని ఎరగడం ఎంత అద్భుతంగా ఉంటుంది! యేసుక్రీస్తువారు మన పక్షమున వాదిస్తారు. పైగా, ఆయన దాన్ని "ఉచితంగా" చేస్తారు – కేవలం ఆయన మనలను ప్రేమించిన దాన్ని బట్టి! తన డిఫెన్సులో ఆయన జయశాలియై ఉంటాడని మనకు తెలుసు! యేసును బట్టి, "నేరము మోపువాడెవడు?" అనే ప్రశ్నకు జవాబు "ఎవడూ లేడు" అనేదే.

## "మనలను ఎడబాపునదెవరు?" (8:35-37)

నేను నొక్కి చెప్పదలచుకున్న మూడవ ప్రశ్నకు యిది మనలను తెస్తుంది: "క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపువాడెవడు?"[16] (35ఎ వచనం). సందర్భంలో, "క్రీస్తు ప్రేమ" అనేది, మనపట్ల క్రీస్తుకు ఉన్న ప్రేమ సూచింపబడింది.

తన దినాల్లో క్రైస్తవుల మధ్య ఉన్న సమస్యలను పౌలు పేర్కొన్నాడు: "శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా 'నిన్నుబట్టి దినమెల్ల మేము వధింపబడినవారము వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడినవారము' " (35బి, 36 వచనాలు). 8:35–39 మీద "పరిశుద్ధ లేఖన శిఖరాలు" అనే పాఠంలో చర్చించుదాం. ఇక్కడ కేవలం ఈ పాయింటు మాత్రం అంటాను: నీ జీవితంలోనికి విపత్తు వచ్చినప్పుడు, దేవుడు నిన్ను విడిచిపెట్టాడని దాని అర్థం కాదు. అలా భావించడం సులభం, కదా? సమస్యలు అధికమౌతాయి, బాధలు ముంచివేస్తాయి, ప్రభువు మనలను యింకా ప్రేమిస్తున్నారా అని ఆశ్చర్యపోతూ ఉంటాం. పౌలు జవాబేమంటే, "అవును ఆయన ప్రేమిస్తున్నారు!" వచనం 37 గమనించు: "అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము."

Fritz Ridenour యిలా రాశాడు, "బాధనుండి తప్పింపబడడాన్ని బైబిలు బోధించుట లేదు. అది అలా చేసినట్టయితే – ఆకస్మిక సంభవాలు, బాధలు, హృదయ వేదనలు, క్యాన్సర్‌వంటి వాటిని కేవలం తప్పించుకొనడానికే ప్రతి ఒక్కడు క్రైస్తవుడౌతాడు."[17] (అంటే, జనులు తప్పు కారణాలకు క్రైస్తవులవ్వగోరతారు.) బైబిలు వాగ్దానం చేసేది ఏమంటే, ఏమి సంభవించినా సరే, దేవుడు మనలను ప్రేమిస్తునే ఉంటాడు. మరియు అంతంలో, సమస్తము మేలు కలుగుటకై సమకూర్చి జరిగిస్తాడు (28 వచనం). యౌవనస్థురాలైన కనబోయే భార్య మరణకరమైన ఆకస్మిక సంభవంలో చనిపోయిన విషాదగాథను మా ప్రాంతంలో ఉన్న టి. వి. స్టేషన్ యిటీవల రిపోర్టు యిచ్చింది.

ఆమె బిడ్డ ఆమె దేహంలోనుండి తుంచివేయబడవలసి వచ్చింది. ఆమెకు వివాహం చేసిన, సమాధి కార్యక్రమం చేసిన సువార్తికుడు టి. విలో ఇంటర్వ్యూ చేయబడ్డాడు. "దీనికి ఏమైనా అర్థమున్నట్టు ఎలా ఆలోచించాలి?" అని టి. వి. న్యూస్ రిపోర్టర్ అడిగాడు. దానికి సువార్తికుడు యిలా బదులిచ్చాడు, "ఇది కథ యొక్క అంతం కాదు.' '[18] నమ్మకమైన దేవుని బిడ్డకు విపత్తు అనేది "కథ యొక్క అంతం" కాదు. కథ యొక్క అంతమేమంటే, ఏమి సంభవించినా సరే – కథ యొక్క అంతం దేవుడు మనలను ప్రేమిస్తున్నాడనునదియే.

అందునుబట్టి మన మూడవ ప్రశ్న: "క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపు వాడెవడు?" మరియు మనకు గుప్తం చేయబడిన అదే జవాబు మిగిలిపోయింది. "ఎవడే లేడు!" దీనికి మనము "మరి ఏదియు లేదు" అనేదాన్ని చేర్చుదాం.

## ముగింపు

మూడు కీలకమైన ప్రశ్నలు ఎదుట పెట్టబడ్డాయి: "మనకు విరోధియెవడు?"; "మనపై నేరము మోపువాడెవడు?"; "మనలను ఎడబాపువాడెవడు?" ఈ ప్రశ్నల మూడింటికి సత్యమైన ఒకే జవాబు: "ఎవడే లేడు!" నీవు యింకను దేవుని బిడ్డవు కాకపోయినట్టయితే, విశ్వాసపు విధేయతకు యిది నిన్ను రాజేయదా (హెబ్రీయులకు 11:6; గలతీయులకు 3:26, 27). నీవు ఆయన ప్రేమచే ఆవరించబడడానికి లోబడవా?

ఇది నీకు ఆలాటి బుద్ధిని పుట్టించకపోతే, అదే జవాబుతో ఉన్న ఒక చివరి ప్రశ్నను ఆలోచించు: క్రీస్తును, ఆయన మార్గాన్ని అంగీకరించకుండ రక్షింపబడగలవాడెవడు? మరల అదే జవాబు: "ఎవడును లేడు!" నీవు ప్రభువునొద్దకు రావలసియుంటే, వెంటనే ఆలాగు చేయుమని నిన్ను బతిమాలుతున్నాను, వేడుకొంటున్నాను.

---

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

ఈ పాఠానికి మరియొక పేరు "విజయ గీతము" లేదా "తన ప్రజలపట్ల దేవుని ప్రేమ" అనేది.

---

సూచనలు

[1]John R. W. Stott, *The Message of Romans: God'ßs Good News for the World,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 246. [2]Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 281. [3]కొంతమంది రచయితలు ఈ అంశంపై పౌలు తన పత్రికనంతట ిని కేంద్రీకరించాడు అని నమ్ముతారు; కొందరు, 5వ అధ్యాయం ఈ అంశంపై కేంద్రీకరించబడింది అని అంటారు; మరికొందరు, ఈ విషయంపై 8వ అధ్యాయం వివరిస్తుంది అని అంటారు. [4]మన మూల వాక్యమంతటిలో, "మన" అనేది నమ్మకమైన క్రైస్తవులను సూచిస్తుంది. [5]ఒక భావంలో క్రీస్తు అందరి కొరకు చనిపోయారు; అయితే మరియొక భావంలో, ఆయన మరణము యొక్క ఉపకారాలను అనుభవించేవారికొరకు చనిపోయాడు. తరువాత భాగము యిక్కడ చూపబడ

ింది. [6]సెప్టూజెంట్, లేక LXX, పాత నిబంధనకు గ్రీకు తర్జుమా అయ్యింది. [7]రోమా 8:32లో “ఒక ప్రత్యేకమైన బాంధవ్యం కొరకు సొంత పాయింట్లు,” “క్రీస్తు కుమారత్వానికిని, మన కుమారత్వానికిని వ్యత్యాసం” (Leon Morris, *The Epistle to the Romans* [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988], 335, n. 149). [8]Octavius Winslow, *No Condemnation in Christ Jesus* (N.p., 1857), 324; quoted in Stott, 255. [9]“Anthropomorphism” దేవునికి మానవ లక్షణాలున్నట్టు మాట్లాడడం. బైబిలు తరచుగా ఈ విధమైన సర్దుబాటు భాషను ఉపయోగించి దేవుని “ముఖము,” “కన్నులు,” “చేతులు” అని అంటుంది. [10]G. C. Brewer, *Christ Crucified: A Book of Sermons* (N.p., 1928; reprint, Nashville: B. C. Goodpasture, 1952), 53.

[11]తన కుమారుడైన క్రీస్తుకు వేరుగా దేవుడు మనలను దీవించడు. సమస్త ఆశీర్వాదములు వారిరువురునుండి మనకు లభిస్తాయి. [12]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 196. [13]*The Analytical Greek Lexicon* (London: Samuel Bagster & Sons, Ltd. 1971), 113. [14]Moo, 282. [15]Jim McGuiggan, *The Book of Romans,* Looking Into The Bible Series (Lubbock, Tex.: Montex Publishing Co., 1982), 266. రోమా 14లో పౌలు దీనిని ప్రధానమైన పాయింటుగా McGuiggan గుర్తించాడు. [16]“ఎవరు” అనేది *tis* అనే ప్రశ్నార్థకపు సర్వనామమునుండి తర్జుమా చేయబడింది. అదే మాట ఈ పాఠంలోని యితర రెండు ప్రశ్నలలో ఎత్తి చూపబడింది. సాధారణంగా, “ఎవరు” అనేది జనులను సూచిస్తుంది, వస్తువులను కాదు; కాని పౌలు యొక్క ప్రశ్నను వెంబడించిన జాబితాలో విషయాలను పేర్కొన్నాడు మనుష్యులను కాదు. *Tis* అనేది “ఎవరు” అనడంకంటె “ఏమి” అని తర్జుమా చేయవలసియుంది. జాబితాలో పేర్కొన్న బాధల్లో ఎక్కువ భాగం కలిగించినవాటి వెనుక చురుకుగా ప్రజలున్నారు అందువలన పౌలు యిలా గుప్తం చేసియుండవచ్చు. [17]Fritz Ridenour, ed., *How to Be a Christian Without Being Religious* (Glendale, Calif.: Regal Books, G/L Publications, 1967), 74. [18]This illustration was used by Mel Stinnett in a Bible class taught at Eastside church of Christ, Midwest City, Oklahoma, 26 December 2004.